విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 26, డిసెంబర్ 2024

వృద్ధాశ్రమానికి సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని కోన రోడ్డులో గల చవ్వా అశ్వర్థమ్మ వృద్ధాశ్రమంలో బుధవారం ముల్లా సయ్యద్ వలి, ఖాసింబి దంపతులు తమ పెళ్లిరోజు సందర్భంగా నిత్యావసర సరుకుల పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముల్లా సయ్యద్‌వలి కుటుంబ సభ్యులు ముల్లా ఖాసింబి, ముల్లా గౌసియా, బర్దిలాల్ ఆయిషా బాను, లాల్‌వలి, లాల్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నేటి యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తిదాయకం

పోస్టర్లు విడుదల చేస్తున్న నిర్వాహకులు

విశాలాంధ్ర-ఉరవకొండ : నేటి తరం యువతకు స్వామి వివేకానంద జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకమని ఉరవకొండ గవి మఠం ఉత్తరాధికారి కర్రీ బసవ రాజేంద్ర స్వామి తెలిపారు. అసోసియేషన్ ఆఫ్ యోగ ఉరవకొండ రీజన్ (ఆయుర్) వారి ఆధ్వర్యంలో జనవరి 12వ తేదీన స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహిస్తున్న పోటీలకు సంబంధించిన పోస్టర్లను బుధవారం ఉత్తరాధికారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని సాంప్రదాయాలను విదేశాలకు చాటి చెప్పిన గొప్పవ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. ఆయుర్ నిర్వాహకులు తాటికొండ వెంకట్, సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జనవరి 10వ తేదీన ఉరవకొండ ఎస్కే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచన, భగవద్గీత, వేషధారణ యోగాసనాలు తదితర అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నామని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వివేకానంద జయంతి రోజు 12వ తేదీన బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. కార్యక్రమంలో జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఓబులేసు, దివాకర్, పుష్ప అక్క తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుల కలయిక ఎంతో ఆనందదాయకం

విశాలాంధ్ర-తాడిపత్రి : పదో తరగతి స్నేహితుల కలయిక ఎంతో ఆనందదాయకంగా ఉందని తాడిపత్రి రూరల్ శివగంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్లో సి.ఐ శివగంగాధర్ రెడ్డి 2002-2005 బ్యాచ్ యస్.సిసి స్నేహితులు ఆయనతో కలిసి సిఐ శివగంగాధర్ రెడ్డిని ఘనంగా సన్మానం చేశారు. సి.ఐ శివ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నా మిత్రులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో స్థిరపడి 19 సంవత్సరాల తర్వాత పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుని అందరూ తాడిపత్రికి వచ్చి నన్ను కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మిత్రుల అందరు ఏపి రంగాలలో స్థిరపడి ఉన్నారో, వారి సమస్యలను అందరిని అడిగి తెలుసుకొన్నానని తెలిపారు. అలాగే రాబోయే రోజులలో కూడా కుటుంబ సమేతంగా కలుద్దామని తెలియజేశారు. ఎస్ఎస్‌సీ మిత్రులు టీచర్ రమేష్ నాయక్, సైకాలజిస్ట్ డాక్టర్ పెద్ది గారి లక్ష్మన్న, జావిద్ మాట్లాడుతూ స్నేహం గురించి వివిధ సందర్భా లలో జరిగిన పాత విషయాలు అన్నీ గుర్తు చేసుకున్నారు. మిత్రులు అందరు కలసి వారి ఆలోచనలు, భావాలను పంచుకోవడం వల్ల వారిలో ఉన్న మానసిక సమస్యలను దూరం చేసుకోవచ్చు అన్నారు. స్నేహం గొప్పతనం, స్నేహం యొక్క లాభాలు గురించి తెలిపారు. కార్యక్రమంలో రఘుబాబు, డోన్ మహేష్, రసూల్, ఆర్.మహేష్, జాకీర్, మనోహర్, రామకృష్ణ, షేక్ షావలి, రంగస్వామి, మహమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.

లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర-బెలుగుప్ప : మండలంలోని హనిమిరెడ్డి పల్లి గ్రామం, బ్రహ్మయ్య స్వామి గుడి దగ్గర శుక్రవారం ఉదయం సుమారు 6.30 గంటల సమయంలో కళ్యాణ దుర్గం నుండి బీహార్ రాష్ట్రం హోతియా దియారా గ్రామానికి చెందిన సద్దాం హుసేన్(40) అనంతపురానికి మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా లారీ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. డ్రైవరు పులేంద్ర లారీని నిర్లక్ష్యంగా, అతి వేగంగా నడుపుతూ ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రుడి తమ్ముడు ఇమామ్ హుసేన్ ఫిర్యాదు ఎస్సై శివ సార్ కేసు నమోదు చేశారు.

భూమి పాసుబుక్ పోయినది

తాడిపత్రి మండలంలోని చిన్న పోలమడ గ్రామపంచాయతీలోని రావి వెంకటంపల్లి గ్రామానికి చెందిన మంజుల రామసుబ్బన్న కుమారుడు మంజుల నాగభూషణంకు చెందిన పట్టాదారు పాసుపుస్తకం పోయినది. చిన్నపోలమడ గ్రామంలోని భూమి సర్వే నెంబర్లు 777, 778, 779, 781, 782 ఖాతా నెంబరు : 2515 విస్తీర్ణం 2.27 గల భూమి పాస్ పుస్తకంతో డిసెంబర్ 10వ తేదీ మంగళవారం రోజు ద్విచక్ర వాహనంలో తాడిపత్రి ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ వద్దకు వెళ్లాను. అక్కడ నా పాసు బుక్కు పోయినది. కావున భూమి పాస్ పుస్తకం ఎవరికైనా దొరికిన యెడల ఫోన్ నెంబర్ 9908722253కు సమాచారం ఇవ్వాలని కోరుతున్నాము.

నేడు సీపీఐ శతజయంతి ఉత్సవాలు

▸ వాడవాడలా రెపరెపలాడనున్న ఎర్రజెండా ▸జయప్రదం చేయాలని నాయకుల పిలుపు

విశాలాంధ్ర-రాయదుర్గం అర్బన్: సిపిఐ ఆధ్వర్యంలో డిసెంబర్ 26న జరుగుతున్న సీపీఐ 100వ శత వార్షికోత్సవ వేడుకలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నాగార్జున పేర్కొన్నారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ సీపీఐ పార్టీ ఏర్పడి 99 సంవత్సరాలు పూర్తయి 100వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఎంతో గర్వపడుతున్నామని తెలిపారు. 100 సంవత్సరాల చరిత్రలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అనుబంధ సంఘాలతో కలసి రైతు, కార్మిక, విద్యార్థి, యువజన సమస్యలపై, దేశ వ్యాప్తంగా జరుగుతున్న అవినీతి అక్రమాలపై, ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ సమస్యల పరిష్కారం కోసం పెద్దఎత్తున ఉద్యమాలు చేశామని తెలిపారు. ముఖ్యంగా భూ పోరాటాలు, అదే విధంగా కార్మికుల శ్రమ దోపిడీపై విద్యుత్ సమస్యలు, పేదలకు ఇంటి స్థలాల విషయంలో, వ్యవసాయ నల్ల చట్టాల రద్దు కోసం ఇలా అనేక రకాలుగా ప్రజా వ్యతిరేక విధానాలపై ఎదురొడ్డి నిరంతరం సమాజ శ్రేయస్సు కోసం పోరాటం చేసే పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. మరెన్నో ఉద్యమాలు పోరాటాలు, అరెస్టులు, ప్రాణ త్యాగాలు చేసి డిసెంబర్ 26న 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్స రాలలో అడుగుతున్న పార్టీకి విప్లవ వందనాలు తెలియజేశారు. సీపీఐ ఎర్రజెండా రెపరెపలాడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కష్టజీవుల కోసం శ్రమజీవుల పోరాడే కమ్యూనిస్టు పార్టీలు అధికా రంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగు తుంది అన్నారు. సిపిఐ 100 సంవత్సరాల శత వార్షికోత్సవ సభకు నియోజకవర్గ, మండల, కార్యదర్శులు పార్టీ కార్యకర్తలు, మహిళా సంఘం నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో తిప్పేస్వామి, నరసింహులు, దుర్గన్న, అంజి, నాగరాజు, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల పక్షపాతి సీపీఐ

విశాలాంధ్ర-ఉరవకొండ : సీపీఐ పార్టీ ఆవిర్భవించి 100వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా వాడవాడలా నిర్వహిస్తున్న శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఉరవకొండ నియోజకవర్గ పార్టీ కార్యదర్శి జే.మల్లికార్జున, వజ్రకరూరు కార్యదర్శి సుల్తాన్, పార్టీ నియోజకవర్గ నాయకులు చెన్నరాయుడు కార్యకర్తలు, అన్ని వర్గాలకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ 100 సంవత్సరాల కాలంలో సీపీఐ పార్టీ కుల మత వర్గ విచక్షణ లేని సమాజం కోసం పోరాడిందని అన్నారు. ఆనాడు జమీందారీ జాగీర్దారీ వ్యవస్థలను రద్దు చేయాలని గ్రామీణ ప్రాంతాలలో భూస్వామ్య పెత్తందారులు పేద రైతాంగంపై సాగిస్తున్న దౌర్జన్యాలను అరికట్టాలని, కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం సాధించుటకు పోరాటం సాగించి విజయం సాధించిందని, దొరల పంచన జీతగాడి జీవితాన్ని అనుభవించిన బడుగు జీవులకు అండగా నిలబడి పోరాటాలకు సిద్ధం చేసిందని తెలిపారు. ఉరవకొండ నియోజకవర్గంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కౌకుంట్ల భూ పోరాటం చరిత్రలో నిలబడి పోతుందన్నారు. భూమికోసం భుక్తి కోసం శ్రమజీవుల బడుగు జీవుల సమస్యల పరిష్కారం కోసం వారి ఇళ్లస్థలాలు, రేషన్ కార్డులు మౌలిక సమస్యల పరిష్కారంకొరకు అనేక పోరాటాలు చేసి అనేక పోలీసు కేసులు ఎదుర్కొని ప్రజలకు వేలాదిమందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి వారి మౌలిక సమస్యలపై పోరాడి విజయం సాధించిన చరిత్ర సిపిఐ దన్నారు. ప్రజల సమస్యలను నిరంతరం అధ్యయనం చేస్తూ ఒక్కొక్కటిగా పరిష్కరించుకొనుచు సిపిఐ నాయకత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు గానే మల్లేష్, పురిడి తిప్పయ్య పాల్గొన్నారు.

శతాబ్ది ఉత్సవాలకు తరలిరండి

విశాలాంధ్ర-గార్లదిన్నె: భారత కమ్యూనిస్టు పార్టీ 100వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శతాబ్ది ఉత్సవాలను మండల సమితి ఆధ్వర్యంలో కణంపల్లి, పెనకచర్ల ,పెనకచర్ల డ్యాం, మర్తాడు, కమలాపురం, పెనకచర్ల, కొత్తపల్లి, కల్లూరు గ్రామాలలో గురువారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు సీపీఐ నాయకులు తెలిపారు. ఈ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని గార్లదిన్నె మండల సిపిఐ నాయకులు శ్రీనాథ్ చౌదరి పిలుపునిచ్చారు. గార్లదిన్నె మండలంలో జరగబోయే శతాబ్ది ఉత్సవాలలో నియోజకవర్గ జిల్లా స్థాయి నాయకులు పాల్గొంటా రని తెలియజేస్తున్నాము. అందులో భాగంగా కణంపల్లి గ్రామం

లో బుధవారం పార్టీ జండా స్తూపాన్ని నిలబెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రామకృష్ణ జగన్నాథ నరేంద్ర, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రేమకు ప్రతిరూపం ఏసుక్రీస్తు

విశాలాంధ్ర-అనంతపురం : జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఈ వేడుకలకు ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ మాట్లాడుతూ ఏసు క్రీస్తు ప్రేమకు ప్రతిరూపమన్నారు. సమాజంలో ప్రతిఒక్కరూ కులమతా లకు అతీతంగా సేవాభావం, ప్రేమ, మానవత్వం కలిగి ఉండి ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్‌రెడ్డి, చర్చి ఫాదర్ వినోద్‌కుమార్, ఆర్ఐలు రాముడు, బాబు, పోలీసు అధికారుల

సంఘం కార్యకర్గ సభ్యులు జాఫర్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, శ్రీనివాసులు నాయుడు, నాగరాజు, మసూద్ వలీ పాల్గొన్నారు.

సర్వమానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన యుగకర్త యేసు క్రీస్తు

క్రిస్మస్ వేడుకుల సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

విశాలాంధ్ర-అనంతపురం: సర్వమానవాళికి శాంతి సందేశాన్ని ఇచ్చిన యుగకర్త యేసు క్రీస్తు అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సప్తగిరి సర్కిల్‌లోని ఎన్ఐయూ, జీసెస్ నగర్ లోని హెర్మోన్, సి ఎస్ ఐ హెూలీ ట్రినిటీ చర్చిలలో జరిగిన ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. పాస్టర్ల ఆయన్ని ప్రత్యేకంగా ఆశీర్వదించారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్లను, క్రిస్టియన్ సోదరులను ప్రత్యేకంగా కలిసి సందడిగా గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చని యేసుక్రీస్తు చూపించారన్నారు. కర్తవ్యం, ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగం ప్రతి ఒక్కరిలో అలవరుచుకోవాలన్నారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలందరికీ ఏసుక్రీస్తు ఆశీర్వాదాలు ఉండాలని ఆకాంక్షించారు.

పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం బండగేరిలో గల లార్డ్ జీసస్ చర్చిలో బుధవారం వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు,లార్డ్ జీసస్ చర్చ పాస్టర్ వై.పి.బాబు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి జీసస్‌ను ఆరాధిస్తూ భక్తి శ్రద్ధలతో కీర్తనలు ఆలపించారు. అనంతరం కేక్‌కట్ చేసి సంబరాలు చేశారు. పేద మహిళలకు లార్డ్ జీసస్ చర్చ్ పాస్టర్ వైపి బాబు చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఏసుక్రీస్తు నామస్మరణతో చర్చి ప్రాంగణం మార్మోగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

క్రీస్తు సందేశం వినిపించిన పాస్టర్లు

విశాలాంధ్ర-రాయదుర్గంటౌన్: రాయదుర్గం పట్టణంలోని క్రిస్టియన్లు క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక గంట చర్చి, బిటిపి రోడ్‌లోని సెయింట్ మీది చర్చ్, తదితర చర్చలలో తెల్లవారుజాము నుండి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సెయింట్ మేరీ చర్చి నందు ప్రత్యేక పాత్రలు సాధించారు. కర్నూల్ నుండి వచ్చిన పాస్టర్లచే భక్తాలకు క్రిస్మస్ బోధనలు వివరించారు.

క్రిస్మస్ వేడుకలు, గృహ ప్రవేశానికి హాజరైన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలోని వైసీపీ నాయకుడు ఉమ్మడి రామాంజనేయ రెడ్డి నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిథులుగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, మాజీ జెడ్పీటీసీ వెన్నపూస వెంకటరామిరెడ్డి, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్, భోగాతి బ్రహ్మానందరెడ్డి, బుధవారం హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమానికి హాజరయ్యారు. ఎంపీటీసీలు వెంకట నాయుడు, గొడ్డుమర్రి రామ్మోహన్, ఆవుకు నాగరాజు కోట చౌదరి, టీవీ ప్రసాద్ తదితరులు ఉన్నారు. అనంతరం కమలపాడు రోడ్డు ఆగాపే ఆశ్రమంలో ఫాదర్ బత్తుల ప్రసాద్ ఆహ్వానం మేరకు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మండల కన్వీర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం బొంబాయి రమేష్ నాయుడు కాసా చంద్రమోహన్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారించాలి..

ఏఐటీయూసీ..సీఐటీయూ కార్మిక సంఘాలు ఆందోళన..

విశాలాంధ్ర-గుంతకల్లు: ఉద్యమాల్లో భాగంగా బుధవారం నాలుగు డివిజన్‌లో కార్మిక రోదన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు వీరభద్ర స్వామి సంఘం అధ్యక్షులు చిన్న కొండయ్య ఏఐటీయూసీ మండల అధ్యక్షులు సురేష్ సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సీఐటీయూ నాయకులు నరసయ్య, జగదీష్ మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక సమస్యలు కొండలా పరిష్కారానికి కమిషనర్ చొరవ చూపటం లేదని మండిపడ్డారు. గత కమిషనర్ అమలుపరిచినవి, అమలుపరచకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, కార్మికుల హక్కుగా ఉన్న సెలవులు వాడుకుంటే జీతాలు బిల్లు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఆప్కాస్ వర్కర్లకు వారసులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని, పనికి అవసరమైన పనిముట్లు సక్రమంగా ఇవ్వడం లేదని, డైలీ వేజెస్ కార్మికులకు పని యందు ప్రమాదం జరిగిన వైద్య సౌకర్యం కల్పించడం లేదని, అనారోగ్య పాలైన లీవులు ఇవ్వడం లేదని.. ఇలా అనేక సమస్యల పైన రెండు రోజులుగా నల్ల బ్యాడ్జీల నిరసనలు చేపడతామన్నారు. కమిషనర్ స్పందించ కుంటే శుక్రవారం పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. నాయకులు పేర్కొన్నారు. సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు ప్రేమ్ కుమార్, అరుణ, ఏషు, దాసు, పెద్ద పెంచలయ్య రామాంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో ఐదుగురు నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర-తాడిపత్రి: రావి వెంకటంపల్లి సమీపంలో ఈనెల 23వ తేదీన జరిగిన హత్య కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి బుధవారం మీడియా ముఖంగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రావి వెంకటాంపల్లి గ్రామానికి చెందిన పెద్దిరాజు, రంగనాయ కులు డ్రైవర్‌గా వెళ్లే ఐచర్ వాహనానికి క్లీనర్ గా హత్య కాపాడిన చిన్నమంటి వంశి వెళ్లేవాడని, క్లీనర్ గా వెళ్లేటప్పుడు డబ్బులు ఇవ్వనందున పెద్దిరాజు, రంగనాయకు లతో గొడవపడినాడు. దీంతో పెద్దిరాజు, రంగనాయకులు మనసులో పెట్టుకొని వంశీని హత్య చేశారన్నారు. తాడిపత్రి సబ్ డివిజినల్ పోలీస్ అధికారి పి.రామక్రిష్ణుడు పర్యవేక్షణలో రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి ఆయిన తాను హత్య కేసులో రావి వెంకటాంపల్లి గ్రామానికి చెందిన చాపగాళ్ళ కుళ్లాయప్ప కుమారుడు సి. పెద్దిరాజు(39), చాపగాళ్ళ కుళ్లాయప్ప కుమారుడు సి.రంగనాయకులు(42), చాపగాళ్ళ నాగరాజు కుమారుడు సి. రవి కాంత్ ఏ రవి(42), నరసయ్య గారి పెద్దయ్య కుమారుడు పి. వెంకటేష్(20)నిందితులను బుధవారం ఉదయం 8 గంటల సమయంలో ఆటోనగర్ బైపాస్ వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుండి కత్తి, గుండు రాయి, పల్సర్ మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని, నిందితులను కోర్టు హాజరు పరుస్తామని చెప్పారు.

విద్యార్థుల సమస్యలపై పోరాటాలు నిర్వహించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై విద్యార్థిలు పోరాటాల నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆర్ఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి తెలిపారు. ఉరవకొండ పట్టణంలో బుధవారం రేవలేషనరీ స్టూడెంట్ యూనియన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి చిరంజీవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న నాడు నేడు పథకం కింద మంజూరైన భవనాలను తక్షణమే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎన్నికైన నూతన కమిటీని ఆయన ప్రకటించారు. జిల్లా కన్వీనర్‌గా హిరణ్య జిల్లా కో కన్వీనర్ చత్రపతి, ఉరవకొండ మండల అధ్యక్షుడు గా మల్లి ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు జిల్లా కార్యదర్శి చిరంజీవికి కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి సేవలు మరువలేనివి

శత జయంతి సందర్భంగా పలువురు నాయకుల ఘన నివాళులు

విశాలాంధ్ర-అనంతపురం: భారతరత్న మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి అనంతపురం బిజెపి జిల్లా కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ సంధి రెడ్డి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూ మధ్యతరగతి ఉపాధ్యాయుడుగా కుమారుడు స్థాయి నుంచి దేశం గర్వించే ప్రధానమంత్రిగా వాజ్‌పేయి ఎదిగారని పేర్కొన్నారు. ఆయన దూర దృష్టి ఫలితంగా దేశం వికసిత్ భారత దిశగా ముందడుగు వేసేందుకు పటిష్టమైన పునాది ఏర్పడిందని, రాజకీయాల కన్నా ప్రజలకే విలువ ఇచ్చారని కొనియాడారు. అందుకే ప్రతిపక్షంలో ఉండి కూడా నాటి ప్రధాని పీవీ నరసింహారావు అడిగిన వెంటనే ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించేం దుకు అంగీకరించి పాక్ దుర్నీతిని ఎండగట్టారని గుర్తు చేశారు. 1984లో బీజేపీకి ప్రజలు ఇచ్చింది రెండే సీట్లే ఆ స్థాయి నుంచి పార్టీకి ప్రజాదరణ పెంచి సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతూ ఐదేళ్లు ప్రధానమంత్రిగా కొనసాగిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు ద్వారా దేశవ్యాప్తంగా విస్తృత రహదారి వ్యవస్థను నిర్మించిన ఘనత వాజ్‌పేయి సర్కార్ సొంతం అన్నారు. కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ రత్నమయ్య, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రా రెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి చిరంజీవి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్ గౌడ్, పార్లమెంటు కన్వీనర్ లలిత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, సీనియర్ నాయకులు అల్లాడి రామచంద్రయ్య, కుళ్లాయప్ప,కొనకొండ్ల రాజేష్, గొంది అశోక్, శాంత కుమార్, చంద్రకళ, కొట్టం జయలక్ష్మి, సాకే శివశంకర్, ఇలియాజ్, రంజిత్, నాగరాజు, రాజేష్, మల్లోబులు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాజ్‌పేయి శత జయంతి

విశాలాంధ్ర-కణేకల్లు : మాజీ ప్రధాని వాజపేయి 100వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహిం చారు. కనేకల్ గ్రామంలోని శ్రీ చిక్కనేశ్వర స్వామి కళ్యాణ మండపంలో బీజేపీ మండలాధ్యక్షులు మల్లయ్య చౌదరి, బీజేపీ మాజీ మండలాధ్యక్షుడు కురుబతిప్పేస్వామి, సీనియర్ నాయకులు కే.రవికుమార్, నాగభూషణ, కే.క్రాంతి కుమార్, హనుమంతరెడ్డి వాజ్‌పేయికి ఘనంగా నివాళులు అర్పించారు.

వాజ్‌పేయి జయంతి సందర్భంగా పాలు, బ్రెడ్డు పంపిణీ

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో బుధవారం చవ్వ అశ్వర్థమ్మ వృద్ధా ఆశ్రమంలో భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి 100 జయంతి సందర్భంగా ఆశ్రమలోని వృద్ధులకు పాలు, బ్రెడ్డు పండ్లు పంపిణీ చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పొట్టే గంగాధర్ చింత చౌడయ్య మాట్లాడుతూ దేశ ప్రధానిగా, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా కార్యదర్శి పందు లక్ష్మీదేవి ఉపాధ్యక్షులు బలభద్ర రాజశేఖర్ దాసరి జయరాముడు ఎస్సీ మోర్చ అధ్యక్షుడు వేణుగోపాల్ కిసాన్ మోర్చా అధ్యక్షులు తిరంపురం జగదీష్ కుమార్ కార్యదర్శి రామకృష్ణ, మంగళ వెంకట గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో చవ్వా గోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-యాడికి: కోన ఉప్పలపాడు గ్రామాల్లో క్రిస్మస్ గ్రామానికి చెందిన క్లాస్ 1 కాంట్రాక్టర్ టిడిపి సీనియర్ నాయకులు చవ్వా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేకు కట్ చేసి క్రైస్తవ సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. డప్పు వాయిద్యాలతో క్రైస్తవ సోదరులు ఆహ్వానం పలికారు. ప్రభు ఏసుక్రీస్తు దయ ఎల్లవేళలా అందరిపై కలగాలని పాస్టర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 26, డిసెంబర్ 2024

పల్లెల్లో బెల్ట్ షాపుల చిచ్చు..

- పవిత్ర స్థలాలలో మద్యం విక్రయాలు..!
- చీకటి దందాకు తెరలేపిన సిండికేట్ ముఠా
- కళ్లుండి కబోదిలా మారిన అధికారులు..

నందమూరి తారక రామారావు ప్రాతినిధ్యం వహించిన లేపాక్షి మండలంలోని పల్లెల్లో బెల్టు షాపులు విషం చిమ్ముతున్నాయి. అక్రమ మద్యం ఏరులై పారుతున్నా అటువైపు చూసే నాథుడే కరువయ్యాడు. ఊరికి నాలుగు అక్రమ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న తీరుపై గ్రామస్తులు మండిపడుతున్నారు. 2024లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టగా లాటరీ పద్ధతిలో దుకాణం దక్కిన వ్యక్తిపై దౌర్జన్యకాండకు దిగి కొందరు సిండికేట్ నాయకులు మద్యం దుకాణాన్ని దక్కించుకున్నారు. నాటి నుంచి పల్లెల్లో చీకటి దందాకు తెరలేపారు. దేవాలయాలు, పాఠశాలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు సమీపంలో సాయంత్రమైందంటే మద్యం తాగిన ఆకతాయిల అల్లరి చేష్టలు మితిమీరుతున్నాయి.

- విశాలాంధ్ర లేపాక్షి

లేపాక్షి మండలంలోని కొన్ని పంచాయతీల్లో గల జడ్పీ హైస్కూల్ వద్ద సాయంత్రం బడి వదిలారంటే విద్యార్థినులపై తాగుబోతులు వేధింపులకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లేపాక్షి మండల వ్యాప్తంగా ఉన్న 40 గ్రామాలలో సుమారు 48 బెల్ట్ షాపులు వెలిశాయంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవాలి. సాయంత్రం అయ్యిందంటే ఆడపడుచుల భద్రతపై సర్వత్రా భయాందోళనలు నెలకొంటున్నాయి. కష్టాన్ని నమ్ముకొని జీవనం సాగించే ఈ ప్రాంతంలో సీసాల సవ్వడి నిత్యంకృత్యం అయ్యాయి. చీప్ లిక్కర్ దందా భారీగా పెరిగింది. లేపాక్షిలోనే మద్యం దుకాణంలో ప్రభుత్వ ధరల కంటే రూ.20 నుండి రూ.30లు ఎక్కువ వసూలు చేస్తుంటే పల్లెల్లో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాప్ లో రూ.40 నుండి రూ.50లు పేద ప్రజల రక్తాన్ని పీల్చేస్తున్నారు. మండల పరిధిలోని కొండూరు కల్లూరు పులమతి సిరివరం మానేంపల్లి చోళ సముద్రం గ్రామాలలో ఒకటి నుండి ఐదు బెల్టు షాపుల నిర్వహణ జోరందుకుంది. వీటిపై కనీస దాడులు చేసి చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు ముడుపుల మత్తులో నిర్వాహాలకు చుట్టాలుగా మిగిలారు. పురం అంటేనే నందమూరి బాలకృష్ణ అడ్డాగా చెప్పుకునే ఈ ప్రాంతంలో విద్యాబుద్ధులు సాంస్కృతిక సాంప్రదాయ కళా నైపుణ్యం హస్తకళ వైభవం పరిఢవిల్లుతుంది. అయితే ఆడపడుచుల భద్రతా వలయాలు ఉండాల్సిన మండలంలో అక్రమ మద్యం ఏరులై పారడం ఎంతవరకు సమంజసమని పెద్దఎత్తున చర్చ జరుగుతుంది. అయితే ఎమ్మెల్యే బాలకృష్ణ పేరు చెప్పుకొని అక్రమ దందా జరుగుతున్నట్టు మరి కొంతమంది తెలుగుదేశం నాయకులు చర్చించుకోవడం గమనార్హం. ఇప్పటికైనా లేపాక్షి మద్యం విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పేద కుటుంబాలను మంచి మార్గంలో నడిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రాణాలకు ప్రమాదమైన బెల్టు షాపులను కట్టడి చేయాలని సర్వత్రా కోరుతున్నారు.

బెల్టుషాపుల నిర్వహణపై ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్యను విశాలాంధ్ర వివరణ కోరగా బెల్ట్ షాపులు మండలంలో ఎక్కడా లేవని.. ఎక్కడైనా ఉంటే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా ప్రస్తుతం మా సిబ్బందితో ప్రత్యేక నిఘా ఉంచామని చెప్పడం కొసమెరుపు.

అక్రమ కేసులు బనాయించడం వల్లే వెంకట రెడ్డి మృతి..

- మృతదేహంతో రోడ్డుపై ధర్నా
- తమపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి..
- అసలు నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్

విశాలాంధ్ర-గోరంట్ల: తమకు తమ కుటుంబానికి అవసరం లేని అక్రమ కేసులు బనయించడం వల్లే వెంకటరెడ్డి మృతి చెందాడని ఆగ్రహించిన మృతుని కుటుంబ సభ్యులు బంధువులు బుధవారం ఉదయం స్థానిక గోరంట్ల-హిందూపురం రహదారిలోని చాంద్ ఫంక్షన్ హాల్ ఎదుట రోడ్డుపై శవాన్ని వుంచి ధర్నా చేపట్టారు. మల్లాపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, డీలర్ శ్రీధర్ ఇటీవల తన వీడియోలో ఇద్దరు వ్యక్తులపై వాంగ్మూలం ఇచ్చి తన చావు కారణం వెంకట రెడ్డి, మొహమ్మద్ అని వీడియో విడుదల చేసి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడన్నారు, అయితే పోలీసులు కేసులో వారిని తప్పించి అన్యాయంగా అనవసరంగా తమ తండ్రి వెంకటరెడ్డి పై అక్రమ కేసు పెట్టారని దీనితో పోలీసులు వేధిస్తుండడంతో తలదాచుకున్నాడన్నారు, పోలీసులు ఏకపక్షంగా వవహరి స్తున్నారని ఆరోపించారు, తమకు న్యాయం జరిగేంత వరకు ఇక్కడే వుంటామని తెలిపారు,విషయం తెలుసుకున్న పెనుకొండ డీఎస్పి వెంకటేశ్వర్లు మరియు ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు, సిఐలు మడకశిర సీఐ రాగిరి రాఘువయ్య, పుట్టపర్తి అర్బన్ సీఐ సునీత, పెనుకొండ సీఐ రాఘవన్ గోరంట్ల సిఐ బోయ శేఖర్ లతో వాగ్వాదానికి దిగారు, పోలీసులు భూ వివాదం లో ఉన్న వారిని వదిలిపెట్టి సంబంధం లేని వారిని కేసులో ఇరికించారని,గుండె పోటు వల్లే మృతి చెందాడన్నారు, తమకు తమ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా మృతి చెందిన డీలర్ శ్రీధర్ వాంగ్మూలంలో ఇచ్చిన మాదిరిగా వారిని అరెస్టు చేసి తమపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. దాదాపు గంటకు పైగా రోడ్డుపై శవంతో ధర్నా నిర్వహించడంతో ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసులు వాహనాలను రోడ్డు మళ్లించారు, అనంతరం తమకు రాతపూర్వకంగా వినతిపత్రం అందిస్తే కేసు నమోదు చేస్తామని 12 రోజులు అవుతున్న మీరు ఎందుకు ఫిర్యాదుచేయలేదని బాధితులకు పోలీసులు ప్రశ్నించారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మృతి చెందిన వ్యక్తి ఇచ్చిన వాంగ్మూలం మాదిరిగా కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని అయితే వెంకటరెడ్డి పై కూడా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు మొదట భూమి వారిదేనని దాని మేరకే కేసు నమోదు చేశామని పోలీస్ స్టేషన్ కు వచ్చి వివరాలను ఇవ్వాల్సి ఉండగా పరారవ్వడం జరిగిందన్నారు, కర్ణాటక ప్రాంతంలోని నడింపల్లి లో మృతి చెందిన వెంకటరెడ్డి వాకింగ్ కు వెళుతూ కాలు జారి కింద పడటంతో మృతి చెందాడన్నారు. గౌరీ బిదునూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో కూడా కేసు నమోదు కావడంతో పాటు పోస్టుమార్టం కూడా జరిగిందన్నారు. ఈ కేసు విషయంలో నిందితులను చట్టం మేరకు అరెస్టు చేస్తామని.. ఏ సమాచారం ఉన్న పోలీసులకు తెలియ జేయాల్సిన అవసరం ఉందన్నారు, అయితే మృతి చెందిన వెంకటరెడ్డి కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు, దీంతో ఆందోళన కార్యక్రమాన్ని విరమించారు. ఎస్ఐ సి.బాబు, పెనుకొండ ఎస్ రమేష్ బాబు పాల్గొన్నారు.

మానవహక్కులు, వాటి విధులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా ..

విశాలాంధ్ర-ధర్మవరం: మానవహక్కులు వాటి విధులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని గొర్తి భారతీదేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో చేసిన సహాయ సహకారాలు సేవలను గుర్తించి సేవా దృక్పథంతో తనకు జోనల్ అధ్యక్షులుగా నియమించినందుకు తాను సంతోషిస్తూ, భవిష్యత్తులో అన్ని విధాలుగా అందరికీ అందుబాటులో ఉంటూ మానవ హక్కులపై పోరాటాలు సలుపుతానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతను అప్పగించినందుకు తప్పక నా విధుల యందు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తానని తెలిపారు. అనంతపురంలోని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో నాకు ఈ సర్టిఫికెట్ను ఇవ్వడం జరిగిందని తెలిపారు. పేదలకు వివిధ రకాలుగా సేవలు చేస్తూ, ఆసుపత్రిలో వ్యాధిగ్రస్తులకు అన్నదాన కార్యక్రమాలతో పాటు ఎన్నో సామాజిక సేవలు చేయడం జరిగిందని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం తాను ఒంటరిగా నిలబడి చేసిన సేవలను గుర్తించడం నా అదృష్టంగా భావిస్తానని తెలిపారు. అంతర్జాతీయ మానవ హక్కుల సమితి వ్యవస్థాపకులు, అంతర్జాతీయ అధ్యక్షులు డాక్టర్ ముజాహిద్ నుండి రావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. తన భర్త గొర్తి సుధాకర్ నాయుడు కూడా తనకు అండగా ఉంటూ సేవా కార్యక్రమాలను ప్రోత్సహించేవాడని తెలిపారు. అనంతరం ముజాహిద్ కు, షేక్ షరాఫ్ సోహెబ్‌కు, డాక్టర్ ప్రశాంతికి, సిద్ద వెంకటరమణకు, నాకు సహాయ సహకారాలు అందించిన వారందరికీ వారు పేరుపేరునా అభినందన కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రశాంతి నిలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పుట్టపర్తి : ప్రశాంతి నిల యంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగాయి. సత్యసాయి మహా సమాధిని, సాయికుల్వంత్ మందిరాన్ని విదేశీ భక్తులు రంగురంగుల పుష్పాలతో అలంకరించారు. ఈ సందర్భంగా వక్తలు క్రిస్మస్ పర్వదిన విశిష్టతను భక్తులకు వివరించారు. విదేశీ భక్తుల గాన కచేరి భక్తులను మంత్ర ముగ్ధులను చేసింది. ఎనుములపల్లిలోని సీయోను బాప్టిస్ట్ చర్చ్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి సుదర్శన్ హాజర య్యారు. పాస్టర్ జోసఫ్ విశ్వాసులకు క్రీస్తు జననం, క్రిస్మస్ పర్వదినం ప్రాముఖ్యతను వివరిం చారు. అందరూ క్రీస్తు పాటలు ఆల పించి భక్తిని చాటుకున్నారు. పాస్టర్ జోసఫ్ మాట్లాడుతూ క్రీస్తు మానవాళికి ఒక మంచి మార్గాన్ని చూపారన్నారు. మైక్రో ఇరిగేషన్ అధికారి సుదర్శన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎదుటివారితో శాంతి సమాధానంగా ఉంటూ ప్రేమతో జీవించాలని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఏసుక్రీస్తు అన్నారు.

సర్వ మానవళికి శాంతి సందేమిచ్చిన ఏసుప్రభు..

విశాలాంధ్ర-ధర్మవరం: సర్వ మానవులకి శాంతి సందేశాన్నిచ్చిన యువకర్త ఏసుప్రభువు అని చర్చ్ పాస్టర్లు తెలిపారు. బుధవారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని మార్కెట్ వీధి సిఎస్ఐ చర్చ్, ఎర్రగుంట చర్చ్, సిద్దయ్యగుట్ట చర్చ్, జోగోనిగుంట చర్చ్, కొత్తపేటలోని రైల్వే చర్చిలలో ఉదయము నుండి సాయంత్రం వరకు వివిధ కార్యక్రమాలతో క్రిస్మస్ పండుగను జరుపుకున్నారు. పేదవాళ్లకు అన్నదానం, వస్త్రదానం నిర్వహించారు. పాస్టర్ల ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ప్రత్యేకంగా ఆశీర్వాదాలను ఇచ్చారు. కర్తవ్యం, ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగం ప్రతి ఒక్కరులో అలవర్చుకోవాలని తెలిపారు. చర్చిలలో అధిక సంఖ్యలో క్రైస్తవ సోదర,సోదరీమణులు పాల్గొన్నారు

అన్నమాచార్య విగ్రహం వద్ద నిరసన

విశాలాంధ్ర-ధర్మవరం: తిరుపతిలోని అన్నమయ్య సర్కిల్ వద్ద శ్రీ అన్నమాచార్య విగ్రహానికి క్రైస్తవ మతానికి చెందిన శాంటా క్లాస్ టోపీని పెట్టి స్వామివారిని అవహేళన చేస్తూ అవమానించినందుకు నిరసనగా ధర్మవరంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ ఆవరణలో ఉన్న అన్నమయ్య విగ్రహం వద్ద వీహెచ్‌పీ అన్నమయ్య సేవా మండలి కమిటీ, భక్తులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి మహా భక్తుడు పద కవితా పితామహుడు శ్రీ అన్నమాచార్యుల వారిని ఈ విధంగా అవమానించడం, హిందువుల మనోభావాలను దెబ్బతీయడం దారుణం అన్నారు. దోషులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు మతవిద్వేషాలను రెచ్చగొడుతాయని, పునరావృతం కాకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ తీసుకోవాలని కోరారు. విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి పులిచెర్ల వేణుగోపాల్, ఆర్యవైశ్య సంఘం నాయకులు కలవల రామ్‌కుమార్, అన్నమయ్య సేవ మండలి అధ్యక్షులు పొరాళ్ళ పుల్లయ్య, వారి శిష్యబృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మృతుడు ఓబుల్‌కొండ కుటుంబానికి పరామర్శ ...

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని 27వ వార్డులో ఓబుల్‌కొండ(60) మృతిచెందిన విషాదకరమైన సమా చారం తెలుసుకున్న మంత్రి నియోజకవర్గ ఇంచార్జి హరీష్ బాబు, మంత్రి కార్యాలయ సిబ్బంది, బీజేపీ నాయకుడు డోలు రాజా రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. హరీష్ బాబు బాధిత కుటుంబాన్ని ఓబుల్ కొండ కుమారుడు వంశీ యొక్క ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. వంశీకి మెరుగైన వైద్యం చికిత్సలు పొందేందుకు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని..కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులతో మాట్లాడి సహకారం అందించేందుకు ముందుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మానవతా దృక్పథంతో డోలు రాజారెడ్డి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

27న విద్యుత్ కార్యాలయాల ఎదుట ధర్నా..

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 27న రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ చార్జీలతో పేద, మధ్యతరగతి ప్రజలు నడ్డి విరిచిన ఎన్డీఏ ప్రభుత్వానికి నిరసనగా విద్యుత్ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల కేతిరెడ్డి క్యాంపు కార్యాలయంలో వైసీపీ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరాంరెడ్డి, చేనేత నాయకుడు కాచర్ల అంజి, తదితర నాయకులు ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల ముందు హామీలు గుప్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది తిరగకుండానే, విద్యుత్ ఛార్జీలు పెంచి పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచారని మండిపడ్డారు. ఇందుకు నిరసనగా పట్టణంలోని కాయగూర గల మార్కెట్ వద్ద గల విద్యుత్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా మోసం చేయడం ఎంతవరకు సమంజసమని వారు దుయ్యబట్టారు. విద్యుత్ ఛార్జీలను 15 వేల కోట్లు భారాన్ని పేద ప్రజలపై మోపడం అతి దారుణమని, దుర్మార్గమని వారు తెలిపారు. పెద్ద ఎత్తున పోరాటాలు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, కే తా లోకేష్, మేడాపురం వెంకటేష్ ,బోయ రమాదేవి, గజ్జల శివ, బలం ఓబులమ్మ, వైయస్సార్ విద్యార్థి విభాగ జిల్లా అధ్యక్షులు పురుషోత్తం, అమర్నాథ్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వార్డు ఇన్చార్జులు కత్తి కత్తి పెద్దన్న, కేశవరెడ్డి చౌడప్ప పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రేమ కరుణ సేవకు ప్రతీక ఈ క్రిస్మస్ పండుగ అని నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జి మహేష్ చౌదరి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని గాంధీనగర్ లోని టిడిపి పార్టీ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్‌కట్ చేశారు. క్రీస్తు తాను నమ్మిన వారి కోసం బలిదానాలకు సైతం వెనుకాడని గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ శాంతి మార్గాన్ని అనుసరించాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి విజయ్ సారథి, పూల రామకృష్ణ,భాస్కర్ చౌదరి, ఏగినాటి రమణ, రాఘవ రెడ్డి మల్లెని పల్లి చంద్ర, అమర సుధాకర్, వాల్మీకి అశోక్, నారా పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

12 మంది జూదరుల అరెస్టు ..

విశాలాంధ్ర-తనకల్లు : మండలంలోని మల్లిరెడ్డిపల్లి - చాకివేలు ఆంధ్ర కర్ణాటక సరిహద్దులో రాబడిన సమాచారం మేరకు బుధవారం తనకల్లు ఎస్సై గోపి తన సిబ్బందితో పేకాట స్థావరాలపై దాడి చేసి 12 మందిని అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.56,110లు, 12 మోటార్ సైకిల్స్, 12 మొబైల్స్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

రెండు టన్నుల అరటి పండ్లు పంపిణీ

విశాలాంధ్ర, తాడిమర్రి : మండల కేంద్రంలో బుధవారం మాజీ ప్రధాని భారత రత్న అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా రామాపురం గ్రామానికి చెందిన బీజేపీ మండల ఉపాధ్యక్షులు చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారు. అనంతరం రెండు టన్నుల అరటి పండ్లను తాడిమర్రి గ్రామంలో పంపిణీ చేశారు. నవభారత నిర్మాణానికి బాటలు వేసి ఐటి టెలికం కమ్యూనికేషన్ రంగాల్లో దేశం గొప్ప పురోగతి సాధించేందుకు వాజ్‌పేయి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ధర్మవరం నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గంగులకుంట గోపాల్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు పోతలయ్య, బత్తుల రాఘవ, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, గంగాధర పార్థ సారథి చిలకొండపల్లి నారాయణస్వామి రాజు, రాము, రమణ పాల్గొన్నారు

రొళ్ల ఎస్ఐగా కె.వీరాంజనేయులు

విశాలాంధ్ర-రొళ్ల: మండల నూతన ఎస్సైగా కే.వీరాంజనేయులు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు.గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై రాజశేఖర్ పట్నం స్టేషన్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో తిరుపతి జిల్లా కే.వి.బి పురం స్టేషన్ నుండి రొళ్ల పోలీస్ స్టేషన్ బదిలీ అయినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ పడకుండా విధులు నిర్వహించడం జరుగుతుందని గ్రామాల్లో ఎక్కడైనా కర్ణాటక మద్యం ఇసుక అక్రమ రవాణా తరలించడం వాటిపై ప్రత్యేక నిఘా ఉంచుతామని తెలియజేశారు. అదేవిధంగా గ్యాంబ్లింగ్ మట్కా గంజాయి వంటి అసాంఘిక కార్యక్రమాలు మండలంలో ఎక్కడా జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కృష్ణ దేవరాయల కల్యాణ మండపం పూర్తి చేస్తాను

- బలిజ సంఘ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

విశాలాంధ్ర-కదిరి: కదిరి పట్టణంలో టీడీపీ కల్యాణ మండపంలో జరిగిన బలిజ సంఘం ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. శ్రీ కృష్ణదేవరాయల పట్టణ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.పట్టణంలో ఉన్న బలిజలు ఆర్థికంగా సామాజికంగా పరంగా అభివృద్ధి కావాలని గత 20 సంవత్సరాలుగా బలిజ కులస్థులు తనకు వ్యక్తిగతంగా నియోజకవర్గంలో అండగా నిలుస్తూ వస్తున్నారని గత ఎన్నికల్లో కూడా దాదాపుగా 95% బలిజలు నా గెలుపు కోసం కృషి చేశారని మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ మీకు రుణపడి ఉంటానన్నారు. సాధ్యం అయినంత తొందరగా బలిజ కులస్తులకు ఇచ్చిన మాట ప్రకారం శ్రీ కృష్ణ దేవరాయల కల్యాణ మండపం పూర్తి చేసి మీకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటానని కందికుంట వెంకటప్రసాద్ తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జీ భైరవప్రసాద్, శివ శంకర్, పట్టణ బలిజ సంఘం అధ్యక్షులు కూనక పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ కరుణ సేవకు ప్రతీక క్రిస్మస్

విశాలాంధ్ర-కదిరి: క్రిస్మస్ పండుగ ప్రేమ కరుణ సేవకు ప్రతీకని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద ఉన్న చర్చి, ఇమ్మానియేల్ చర్చి క్రిస్మస్ వేడుకలలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు తాను నమ్మిన వారి కోసం బలిదానాలకు సైతం వెనుకాడని గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈర్ష ద్వేషాలను పూర్తిగా పక్కన పెట్టాలని పాపాలకు దూరంగా ఉండి ప్రేమ తత్వాన్ని అలవర్చుకోవాలన్న క్రీస్తు సూచించిన మార్గాలను అనుసరించాలని పేర్కొ న్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్చిలలో పనిచేసే పాస్టర్లకు గౌరవ వేతనం అందజేయడం శుభ సూచకమన్నారు. కార్యక్రమంలో పెద్దఎత్తున క్రిస్టియన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల నరేష్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై బీజేపీ కేంద్రమంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం చేపట్టిన కార్యక్రమానికి ధర్మవరం ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ (యం.యం.డి.ఏ) ద్వారా నాయకులు మద్దతు తెలుపుతూ పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అమిత్ షా ఫోటోల ప్రతులను కాల్చి పార్లమెంట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం వర్ధిల్లాలి, జోహార్ అంబేద్కర్ అనే నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. అమిత్ షాను భర్త రఫ్ చేసేంతవరకు భవిష్యత్తులో మరిన్ని పోరాటాలను సలుపుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సయ్యద్ రోషన్ జమీర్, ధర్మవరం నియోజక వర్గం అధ్యక్షుడు సయ్యద్ దాదా పీర్, ఖాదర్ వలీ, నబీ రసూల్, తపాల్ దాదాపీర్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ శతజయంతి వేడుకలు..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పాయ్ శ్రద్ధ జయంతి వేడుకలను ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబుతో పాటు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, జింక చంద్రశేఖర్, తదితర సీనియర్ జూనియర్ నాయకులు వాజ్పేయి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ 1998లో ప్రధానిగా పదవీ ప్రమాణం స్వీకరించిన తరుణంలో మన దేశం రాజకీయ అస్థిరత్వంలో కొట్టుమిట్టాడుతోందని, అప్పుడు తనదైన పరిపాలనలో అన్ని సమస్యలను పరిష్కరించిన మహనీయుడు అటల్జీ అని తెలిపారు. ప్రభుత్వానికి దక్షత ఉంటే ఎంతటి పరివర్తనను తీసుకురావచ్చు అటల్జీ చేతుల్లో చూపించారని తెలిపారు. అటల్ జీ నాయకత్వంలో ఏర్పాటైన ఏంటి ఏ ప్రభుత్వం టెక్నాలజీని సామాన్య పౌరులకు అందుబాటులో తేవడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఏడుగురు జూదరుల అరెస్టు.. రూ.3,200లు స్వాధీనం

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని రాగినింగణపల్లి గ్రామ శివారులో జూదమాడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.3200 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వీరేష్ తెలిపారు. జూదమాడుతున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బందితో వెళ్లి స్థావరంపై దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వాలీబాల్ విజేత బుక్కపట్నం జట్టు..

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో విజేతగా బుక్కపట్నం జట్టు నిలిచింది. గత రెండు రోజులుగా నిర్వహించిన ఈ పోటీలో దాదాపు 40 టీమ్లు పాల్గొనగా ఓరాహోరీ పోటీలు సాగాయి. బుధవారం జరిగిన ఫైనల్స్‌లో పుట్టపర్తి, బుక్కపట్నం సర్పంచ్ టీంలు తల పడక బుక్కపట్నం సర్పంచ్ టీం విజేత గెలుపొందింది. రెండవ స్థానంలో పుట్టపర్తి, మూడవ స్థానంలో కోలార్ టీంలు నిలిచాయి. మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు రూ.30వేలు, రెండవ స్థానం రూ.20 వేలు, మూడవ స్థానంలో నిలిచిన జట్టుకు, రూ.10 వేల నగదు అందజేశారు. క్రీడాకారులకు భోజన వసతిని సర్పంచ్ నాగలక్ష్మిరాజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగలక్ష్మి రాజు ,రామ్ లక్ష్మణ్, సామకోటి ఆదినారాయణ, వెంకట రాముడు, సుధీర్, మంజు నిర్వాహకులు పాల్గొన్నారు.

సరస్వతీ విద్యా మందిరం భవన ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురంలోని శ్రీ సరస్వతి విద్యా మందిరం ఉన్నత పాఠశాల నూతన భవనమును బుధవారం భవన దాత అయిన టెక్నాలజీస్ ఫౌండర్, సీఈఓ. కట్టా సురేష్‌బాబు, వారి సతీమణి రాధా, సురేష్ బాబు తల్లి సరోజమ్మ చేతులమీదుగా ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమానికి హిందూపురం వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు, ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ ఎం. శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రామ్మోహన్, వక్తగా ఎన్‌టి.అశోక్ కుమార్ విచ్చేశారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉన్నత పాఠశాల అధ్యక్షులు డి.సత్యనారాయణ రెడ్డి, జిల్లా కార్యదర్శి కేపీ.రాధాకృష్ణ, పాఠశాల కార్యదర్శి బి. వెంకట రాములు, పాఠశాల ప్రధానాచార్యులు కే.అశోక్‌కుమార్, ప్రబంధ కారిణి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు చీరలు పంపిణీ చేసిన డాక్టర్ గోపీనాథ్

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని పేద పిల్లలు చదువుకుంటున్న జీప్సీ హాస్టల్‌లో బుధవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలను హాస్టల్ యజమాని భీమ్లా నాయక్ వారి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశ్వారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన త్రిపుర రిసార్ట్స్ యజమాని డాక్టర్ గోపీనాథ్ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ క్రిస్మస్ వేడుకలకు చేసిన పిల్లల తల్లులకు 40 మందికి చీరలు పంపిణీ చేశారు. డాక్టర్ గోపీనాథ్ సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు,

మృతి చెందిన ఆనందప్పకు నివాళులు

విశాలాంధ్ర-హిందూపురం : కోడిపల్లి వైసీపీ కార్యకర్త ఆనందప్ప గుండెపోటుతో బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇంచార్జ్ టీ యస్. దీపిక, కోడిపల్లి గ్రామానికి వెళ్ళి ఆనందప్ప మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ ఎంపీపీ. అంజిన రెడ్డి, కోడిపల్లి రమేష్ రెడ్డి, నిసార్, కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి, రామాంజి పాల్గొన్నారు.

వైసీపీ పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుడిబండ: స్థానిక వైయస్సార్ సర్కిల్‌లో మండల అధ్యక్షుడు డి.ఎల్ యంజార్ గౌడ్ ఆధ్వర్యంలో కరెంట్ చార్జీలు పెంచడంపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ఆదేశాలతో వైసీపీ పోరుబాట పోస్టర్ ఆవిష్కరించారు. జడ్పిటిసి భూతరాజు,సర్పంచ్ జగదాంబ కృష్ణప్ప, సీనియర్ నాయకులు సిద్ధప్ప, రంగప్ప,సోషల్ మీడియా కన్వీనర్ రామచంద్ర,దేవరహట్టి రంగాధమప్ప, గిరిధర్ నాయక్ పాల్గొన్నారు.

మహిళను దూషించిన వ్యక్తిపై కేసు నమోదు

విశాలాంధ్ర-కదిరి: కూరగాయల వ్యాపారం చేసుకుంటున్న హరిజన కామాక్షిని కులం పేరుతో దూషించిన గౌస్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ నారాయణరెడ్డి తెలిపారు. గౌస్ నుండి కామాక్షి కూరగాయలు అప్పుగా తీసుకునే క్రమంలో డబ్బుల విషయంలో తేడా వచ్చిందని దూషించాడని సీఐ తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 26, డిసెంబర్ 2024

ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు

విశాలాంధ్ర-కణేకల్లు: క్రిస్మస్ పండుగ వేడుకలు మంగళవారం రాత్రి నుండి బుధవారం సాయంత్రం వరకు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం రోజున మధ్యాహ్నం పాస్టర్ జాషువా వారి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను భారీగా నిర్వహించారు. బండేమూల లో ఉన్న అంత్యకాలపు ప్రార్థన మందిరం నుంచి భక్తులు అందరూ ఊరేగింపుగా కనేకల్ గ్రామం పురవీధుల్లో ర్యాలీగా బయలుదేరి ఏసు ప్రభు భక్తి పాటలు పాడుతూ వివిధ రకాల క్రిస్మస్ తాత దుస్తులు పిల్లలు పెద్దలు ధరించి ప్రజల అందర్నీ ఆకట్టుకున్నారు.

చాబాలలో కేక్ కట్ చేస్తున్న క్రిస్టియన్లు, పాస్టర్లు

చాబాల గ్రామంలో ..

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గంలో క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో బ్రదరన్ అసెంబ్లీ చర్చిలో పాస్టర్ సిమోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రైస్తవ సోదరులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రేమ, క్షమాగుణం, కరుణ, ఏసుబోధనలతో క్రైస్తవులు పండగ జరుపుకొంటారని అన్నారు. క్రైస్తవులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే పండగ క్రిస్మస్ అని పేర్కొన్నారు. అందరినీ కలిపి బంధాలను బలోపేతం చేస్తుంది. ఏసుక్రీస్తులో ఉన్న ప్రేమ, సంతోషానికి కృతజ్ఞత తెలిపే అవకాశాన్ని ఇస్తుంది' అని అన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ యేసు సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మహంతి, కర్రెన్న, కరీం, నాగేష్, లక్ష్మీదేవి, అంజనమ్మ పాల్గొన్నారు.

ఉరవకొండ పట్టణంలో కూడా వివిధ చర్చలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

విశ్వవాణి ప్రార్థన మందిరంలో

విశాలాంధ్ర-శెట్టూరు: మండల కేంద్రంలో గల విశ్వవాణి ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని బుధవారం సందర్భంగా గ్రామంలో ప్రధాన వీధులలో విశ్వాసులతో, కలిసి ఏసుక్రీస్తు ప్రభువు జన్మదినం సందర్భంగా రాత్రంతా సువార్త ప్రకటించడం చర్చి నందు ఏసు క్రీస్తు ప్రభువు జననం పాపుల రక్షణ కొరకు, శాంతి సమాధానం, త్యాగం దయాగుణం, కరుణ క్షమాగుణం వంటి సోదర భావాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలందరూ ఏసుక్రీస్తు ప్రభువు చూపిన సన్మార్గంలో నడవాలని, విశ్వ వాణి సంఘ కాపరి పాస్టర్ రెవరెండ్ లక్ష్మన్న క్రీస్తు సందేశం అందించారు. ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో సంఘ పెద్దలు టైలర్ వన్నూరు స్వామి,మాజీ జెడ్పీటీసీ గురు ప్రసాద్, నగేష్ యాదవ్ కుసుమగిరి రైతు ఉత్పత్తి దారుల సంఘం సీఈవో నరసింహమూర్తి, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు,సుధాకర్, లింగప్ప నాగభూషణ సంఘ పెద్దలు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నాగులుకట్ట వీధి నందు గల బైబిలు చర్చి నందు బుధవారం క్రిస్మన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఏసుప్రభువు నామ కీర్తనలతో చర్చులో ప్రార్థన నిర్వహించారు, ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు, మరియు టిడిపి క్రిస్టియన్ మైనారిటీ నాయకులు అంద్రూస్, గృహం నందు జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి, జీసస్ క్రిస్మస్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి నాయకులు, చర్చి ఫాదర్, క్రిస్టియన్ సోదరులు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, బైబిలు చర్చి ఫాదర్ సుధాకర్,సుబ్రహ్మణ్యం,తోటగేరి శ్రీనివాసులు,కురుబ నంజుండ, బాబిరెడ్డి, చెంద్రాయుడు, సోము, బోయ రాము, మల్లిఖార్జున,శ్రీదేవి,బాబావలి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చర్చిలకు పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో కేకులు పంపిణీ

●ప్రత్యేక ప్రార్థనలు చేసిన పాస్టర్లు.. క్రీస్తు మార్గం అనుసరించాలని పిలుపు

విశాలాంధ్ర- ముదిగుబ్బ: మండల వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ పండుగ సందర్భంగా పి పరిటాల శ్రీరాములు ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న చర్చిలకు కేకులు పంపిణీ చేయడం జరిగింది. క్రిస్మస్ పండుగ సందర్భంగా ముదిగిబ్బ మండల కేంద్రంలో ఉన్న చర్చిలలో ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ ప్రతి చర్చి నందు కేక్ లు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

అదేవిధంగా మండల వ్యాప్తంగా ఉన్న అన్ని చర్చిలు పాస్టర్లు సీఎం చంద్రబాబు నాయుడు, పరిటాల శ్రీరామ్ పేర్లపై ప్రార్థనలు చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద రక్తదానం సామాజిక బాధ్యతగా గుర్తించండి..

– యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: రక్తదానం సులువైనది, విలువైనది, మరువలేనిది. స్వచ్ఛంద రక్తదానం సామాజిక బాధ్యతగా గుర్తించండి, రక్తదాతలుగా సంసిద్ధులు కండి, రక్తదానం మనుషుల ప్రాణాలతో పాటు మానవతా విలువలను కాపాడుతుందని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రా రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) ధర్మవరం జోన్ , ఆత్మీయ ట్రస్ట్, ధర్మవరం సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదానం ఆవశ్యకత గురించి ప్రజలందరికీ తెలియపరచే ఉద్దేశంతో ముద్రించిన కరపత్రాలను స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో స్థానిక నాయకులు, ఆత్మీయ ట్రస్ట్ సభ్యులతో కలసి బుధవారం జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ధర్మవరం జోన్ యుటిఎఫ్ నాయకులు రామకృష్ణ నాయక్, ఆంజనేయులు, సకల చంద్రశేఖర్, సాయి గణేష్, గద్దం రామ్మోహన్, హరిశంకర్, వెంకట కిషోర్, ఆత్మీయ ట్రస్ట్ సభ్యులు జశ్వంత్ , ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి..

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణంలోని ఏం ఆర్ సి ప్రాథమిక పాఠశాల ఆవరణము నందు శ్రీ సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం. సుధాకర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మురళి, రామాంజినేయులు ఆధ్వర్యంలో 2025 సంవత్సరం జనవరి 5, 6, 7 మరియు 8 తేదీలలో తూర్పుగోదావరి జిల్లా కాకినాడ నగరము నందు నిర్వహించు రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభల పోస్టర్లను విడుదల చేసారు, ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా యూటీఎఫ్ గౌరవాధ్యక్షులు కృష్ణమూర్తి , మాట్లాడుతూ యూటీఎఫ్ ఆవిర్భావం 50 సం"నుంచి విద్యారంగ వికాసం, ఉపాధ్యాయ సంక్షేమం, తద్వార సమాజాభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు, నిరంతరం ప్రాతినిధ్యాలు, పోరాటాలు, ఐక్య ఉద్యమాలతో నేడు ఉపాధ్యాయుల మెరుగైన ఆర్థిక పరిస్థితి సౌకర్యాల సాధనలో ప్రధాన భూమిక పోషించిందన్నారు, కరువు కాలంలో అంబలి కేంద్రాలు, కరోనాకాలంలో ఐసోలేషన్ కేంద్రాలు, ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు పేద ప్రజలకు సహకారం అందించిన ఏకైక ఉద్యమాల ఉపాధ్యాయ సంఘం యూటీఎఫ్ అంటూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టప్ప, రామకృష్ణ, వెంకటేష్, చాంద్ బాషా, నరసింహులు, కిష్టప్ప, రాంకుమార్, బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయి సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-గోరంట్ల: బీజేపీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ నాయకత్వంలో గోరంట్ల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ శత జయంతి సుపరిపాలన దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, వాజ్‌పేయి సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, బోయ లక్ష్మీనారాయణ, నాగరాజు యాదవ్, వెంకటాచలం, లక్ష్మీనరసు,లక్ష్మీ దేవమ్మ , బాలకృష్ణ, శంకర్, అశోక్, వడలు చంద్ర శేఖర్ రెడ్డి, జెకె జగన్ మోహన్, నరసింహులు, విజయకుమార్ రెడ్డి, వెంకటేష్, గొల్ల కిష్టప్ప, ఆదినారాయణ, అరవిందు, కృష్ణనాయక్, జయ రామ్ నాయక్, రవికుమార్, కళ్యాణ్ కుమార్, నాగేంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఐటీ వింగ్ అధ్యక్షుడిగా దాదిరెడ్డి గంగిరెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి: వైసీపీ జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులుగా దాగిరెడ్డి గంగిరెడ్డిని నియమించినట్లు మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు. బుధవారం వైసిపి పార్టీ కార్యాలయంలో గంగిరెడ్డి మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి శాలువా, పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వెంకటేశ్వర స్వామి ప్రతిమను సహకరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఐటి ఉద్యోగులను వైసీపీ మద్దతుదారులుగా తయారుచేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు పేదలకు ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా గంగిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కీలక పదవిని ఇచ్చినందుకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కచ్చితంగా పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో సీఎంగా జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేగా శ్రీధర్ రెడ్డిని గెలిపించుకుంటామని పేర్కొన్నారు.

క్రీస్తు సందేశాన్ని చాటిన పాస్టర్లు

విశాలాంధ్ర-నంబులపూలకుంట : మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు బుధవారం ఆనందోత్సాహాలతో నిర్వహించారు. చర్చిల్లో మంగళవారం అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. క్రైస్తవులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. పాస్టర్లు ఏసు క్రీస్తు సందేశాన్ని, క్రిస్మస్ విశిష్టతను భక్తులకు వివరించారు. సమష్టి దివ్యబలిపూజ సమర్పించి భక్తులకు సత్ ప్రసాదాలు అందజేశారు. ఆలయానికి వచ్చిన భక్తుల కోసం గురువులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బాల,బాలికలు శాంతా వేషధారణలో అలరించారు. అనంతరం బహుమతులు అందజేశారు.

కొత్తచెరువు మండలంలో..

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల వ్యాప్తంగా క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. కొత్తచెరువులో ఉన్న అన్ని చర్చలలో విద్యుత్ దీపాలతో అలంకరించి బుధవారం ఈ పండుగ వేడుకలను పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పురవీధుల గుండా యేసు బోధనలు తెలియచెప్పుతూ చిన్నపిల్లలతో క్రిస్మస్ తాత వేషధారణలు వేసి చర్చలకు వెళ్లారు. చర్చిలలో కేక్‌కట్ చేసి ఈ పండుగ వేడుకలను నిర్వహించారు.

ఘనంగా వాజ్‌పేయి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: భారతదేశం మాజీ ప్రధాని అటల్ బీహార్ వాచ్ బె, నూరవ జన్మదిన వేడుకలను కూటమి పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలిలోనే నెహ్రూ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమానులు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన దేశానికి ప్రధానమంత్రిగా చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ప్రజాసేవకే ఆయన జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఇలాంటి నాయకున్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శేషాద్రి నాయుడు, దివ్య తేజ, రామానాయుడు, టిడిపి నాయకులు వలిపి శ్రీనివాసులు, నల్లమడ శంకర్, పెద్దన్న, వెంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా రాజం రెడ్డి భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర-బుక్కపట్నం: సత్య సాయి జిల్లా వైసీపీ మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా రాజం రెడ్డి భాస్కర్ రెడ్డి తినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మండల కేంద్రానికి చెందిన రాచం రెడ్డి భాస్కర్‌రెడ్డి సుదీర్ఘ కాలంగా పంచాయతీ రాజ్ శాఖలో డీఈఈ బాధ్యతలు నిర్వహిస్తూ స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. తనకు లభించిన పదవి పట్ల ఆయన మాట్లాడుతూ తన తండ్రి మాజీ ఎమ్మెల్సీ రాచంరెడ్డి వెంక్రట్రాముడు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారని, ఆయన అడుగుజాడల్లో నడిచి మేధావులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి, పార్టీ అభ్యున్నతికి పాటుపడతానని, తన పదవికి న్యాయం చేస్తానని, తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టిన మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డికి,శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

చర్చిల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-అమరాపురం: మండల కేంద్రంలో క్రిస్టియన్ సోదరులు సోదరీమణులు బుధవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. పాస్టర్లు ఏటిఎస్ ప్రకాష్‌రావు ఏసుక్రీస్తు జననం గురించి వివరించడంతో పాటు బైబిల్ గ్రంథంలో ప్రభువు రాసిన కీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో షాసుమ ప్రార్థనమందిరంలో ప్రశాంత్ కుమార్, దేవకుమార్, కిరణ్ కుమార్, అభిలాష్, ప్రేమకుమార్ పాల్గొన్నారు. చిన్నారులు ఏసు ప్రభుపై పాడిన పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కపెర్నహోమ్ ప్రార్థన మందిరం పాస్టర్లు శాంతరాజు ప్రముఖులు సల్మాన్ రాజ్, సుందర్ రాజ్, ప్రభాకర్ పాల్ పాల్గొని క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బెరక ప్రార్థన మందిరంలో పాస్టర్ శ్రీనివాసులు, నారాయణప్ప ప్రార్థనలు చేశారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం

కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-అగళి : భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు మొట్టమొదటి జాతీయ అధ్యక్షులు సుపరిపాలన అందించిన మహా నాయకులు భారతరత్న భారత మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజిపేయి 99 వ జన్మదిన వేడుకలను కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకొన్నారు. ఇందులో భాగంగా మడకశిర పట్టణంలోని సుకన్న ఆస్పత్రి ఆవరణంలో బుధవారం కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వాజీపేయి చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ అటల్ బిహారి వాజ్పేయి భారతియ జనతా పార్టీ తొలి అధ్యక్షుడిగా, పార్టీని అంచలంచెలుగా బలోపేతం చేస్తూ అధికారంలోకి వచ్చారన్నారు. కాంగ్రేసేతర మొదటి ప్రధానమంత్రిగా కూడా అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి ప్రధానమంత్రిగా అనేక సేవలందించారు అనేకమైన ఆర్థిక సంస్కరణలు విప్లవాత్మకమైన రక్షణ సంబంధ ప్రయోగాలు చేసి విజయం సాధించారన్నారు.అలాగే దేశంలోనే అన్ని రోడ్లను నుండి కన్యాకుమారి వరకు కటక్ నుండి లడక్ కొరకు స్వర్ణ చతుర్భుజిగా అందమైన హైవేలుగా నిర్మించాలని వారి దూరదృష్టితో రవాణా రంగంలో దేశం సర్వతోముఖాభివృద్ధి గా చెందిందని కొనియాడారు. ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రంగేగౌడ్ కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇన్చార్జ్ డాక్టర్ కె ఆర్ వి గుప్తా జిల్లా కార్యవర్గ సభ్యులు సిఎల్ ఎంకప్ప కిసాన్ మోర్చా మార్కెట్ యాడ్ కన్వీనర్ సుబ్బరాయుడు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నారాయణప్ప పట్టణ ఉపాధ్యక్షులు భాను దాస్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణ నరసింహప్ప నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అటల్ బిహారీ వాజ్‌పేయికి ఘన నివాళి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం భారతరత్న,భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అటల్ బిహారీ వాజ్పేయి , దేశానికి చేసిన సేవలు గురించి.. అలాగే ఆయన రాజకీయ విలువలు, రాజకీయాలకు కొత్త అర్థాన్ని తెచ్చిన మహానుభావుడని ఆయన గురించి నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి సభ్యత్వ నమోదు బాధ్యుడు డాక్టర్ గోపీనాథ్, రామకృష్ణ, అంగడి రామాంజనేయులు, మేకల రవి, హనుమంతు యాదవ్, మమతమ్మ, సంజీవలక్ష్మి, ముత్యాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బలో..

విశాలాంధ్ర- ముదిగుబ్బ : స్థానిక బస్సు సెంటర్ నందు మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్పేయి శతజయంతోత్సవాలు ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు అర్పించి కేక్ కట్ చేసి పండ్లు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సోమల ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ భరత మాత కన్న మరో ఆణిముత్యం భారత మాజీ ప్రధాని భారతరత్న భారతీయ జనసంఘ్ లో కీలక నాయకుడుగా ఎదిగి భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడై అంచెలంచెలుగా ఎదిగిన ఘనుడు ఓ డజన్ పర్యాయాలు లోక్ సభకు ప్రాతినిథ్యం వహించాడు. క్విట్ ఇండియా ఉద్యమంలో జైలు జీవితం చూశాడు. ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు భారత రత్న అవార్డు ఈ మహనీ యుని ఘనతకు నిదర్శనం భారతీయులందరూ తన పిల్లలే అనుకొని బ్రహ్మ చారిగా గడిపాడు అని కొనియాడారు. వారి జయంతి రోజు ఓ మారు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పనింద్ర గౌడ్ ప్రసాద్ జానగారి నాగభూషణ పసుపులేటి వెంకటేష్ మాలపాటిరామకృష్ణ తుమ్మల సూరి,గణపతి రమేష్ ఇందుకూరు బాబు మహేష్ గంగులప్ప దొరికిల్లు రాములు చాంద్ బాషా సుధాకర్ తుమ్మల సూరి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ దేవరాయల కల్యాణ మండపం పూర్తి చేస్తాను

– బలిజ సంఘం ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

విశాలాంధ్ర-కదిరి: కదిరి పట్టణంలో టీడీపీ కల్యాణ మండపంలో జరిగిన బలిజ సంఘం ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. శ్రీ కృష్ణదేవరాయల పట్టణ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.పట్టణంలో ఉన్న బలిజలు ఆర్థికంగా సామాజికంగా పరంగా అభివృద్ధి కావాలని గత 20 సంవత్సరాలుగా బలిజ కులస్థులు తనకు వ్యక్తిగతంగా నియోజకవర్గంలో అండగా నిలుస్తూ వస్తున్నారని గత ఎన్నికల్లో కూడా దాదాపుగా 95% బలిజలు నా గెలుపు కోసం కృషి చేశారని మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ మీకు రుణపడి ఉంటానన్నారు. సాధ్యం అయినంత తొందరగా బలిజ కులస్తులకు ఇచ్చిన మాట ప్రకారం శ్రీ కృష్ణ దేవరాయల కల్యాణ మండపం పూర్తి చేసి మీకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటానని కందికుంట వెంకటప్రసాద్ తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జీ భైరవప్రసాద్, శివ శంకర్, పట్టణ బలిజ సంఘం అధ్యక్షులు కూనక పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ కరుణ సేవకు ప్రతీక క్రిస్మస్

విశాలాంధ్ర-కదిరి: క్రిస్మస్ పండుగ ప్రేమ కరుణ సేవకు ప్రతీకని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద ఉన్న చర్చి, ఇమ్మానియేల్ చర్చి క్రిస్మస్ వేడుకలలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు తాను నమ్మిన వారి కోసం బలిదానాలకు సైతం వెనుకాడని గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈర్ష ద్వేషాలను పూర్తిగా పక్కన పెట్టాలని పాపాలకు దూరంగా ఉండి ప్రేమ తత్వాన్ని అలవర్చుకోవాలన్న క్రీస్తు సూచించిన మార్గాలను అనుసరించాలని పేర్కొన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్చిలలో పనిచేసే పాస్టర్లకు గౌరవ వేతనం అందజేయడం శుభ సూచక మన్నారు. కార్యక్రమం లో పెద్దఎత్తున క్రిస్టియన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రెండు టన్నుల అరటి పండ్లు పంపిణీ

విశాలాంధ్ర, తాడిమర్రి : మండల కేంద్రంలో బుధవారం మాజీ ప్రధాని భారత రత్న అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా రామాపురం గ్రామానికి చెందిన బీజేపీ మండల ఉపాధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారు. అనంతరం 2 టన్నుల అరటి పండ్లను తాడిమర్రి గ్రామంలో పంపిణీ చేశారు. నవభారత నిర్మాణానికి బాటలు వేసి ఐటి టెలికం కమ్యూనికేషన్ రంగాల్లో దేశం గొప్ప పురోగతి సాధించేందుకు వాజ్‌పేయి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ధర్మవరం నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గంగులకుంట గోపాల్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు పోతలయ్య, బత్తుల రాఘవ, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, గంగాధర పార్థసారథి చిలకొండపల్లి నారాయణస్వామి రాజు పాల్గొన్నారు